నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

సోమవారం 18 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 18, 2023

RAJANNA SIRCILLA

పేజీలు : 8
PAGES




180-65మిలియన్ సంవత్సరాల క్రితం నాటి చేప శిలాజాలు



కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వృక్షశిలాజం



కోట్ల సంవత్సరాల క్రితం నాటి మొక్క శిలాజాలు



పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయ సముదాయం



బ్రిటీషు కాలం నాటి నాణేలు



మ్యూజియంగా మార్చుతున్న కలెక్టరేట్ సమావేశ మందిర లాబీ

# చరిత్రకు జీవం..

# చారిత్రక వైభవం

## పెద్దపల్లి కలెక్టరేట్ లాబీలో నయా మ్యూజియం

- పురాతన వస్తువులు, వృక్ష శిలాజాలతో ఏర్పాటు
- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చొరవతో రూపుదిద్దుకున్న ప్రాంగణం
- త్వరలో మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభం
- ఆనందంలో చరిత్రకారులు



వృక్ష శిలాజాలను శుద్ధి చేస్తున్న చరిత్ర పరిశోధకుడు

మిలియన్ సంవత్సరాల క్రితం నాటి శిలాజాలు, తొలి చారిత్రాత్మక యుగం నాటి మట్టి పాత్రలు, ఆట వస్తువులు, ఆభరణాలు, 20 కోట్ల ఏండ్లనాటి వృక్ష శిలాజాలు, పాతరాతి, సూక్ష్మరాతి యుగం నాటి పనిముట్లు, శాతవాహన కాలానికి చెందిన నాణేలు, వివిధ కాలాల నాటి లిపిలు.. ఇలా ఏండ్లనాటి చారిత్రక సంపదతో పెద్దపల్లిలోని కలెక్టరేట్‌లో మ్యూజియం సిద్ధమైంది. కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ చొరవతో చారిత్రక వైభవానికి అద్దంపట్టేలా రూపుదిద్దుకున్నది. ఇంకా ఈ ప్రాంత పూర్వపు చరిత్రాత్మక ప్రదేశాలు, ప్రాచీన ఆలయాల విశిష్టతను తెలియజేసేలా చరిత్ర పరిశోధకులు, ఆర్కియాలజీ, పౌరసంబంధాల శాఖల అధికారులు ఫొటోల రూపంలో భద్రపరుచడమేకాదు, గోడలపై ఏర్పాటు చేయగా, ఈ ఆధునిక ప్రదర్శన శాల చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నది. త్వరలోనే మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించనుండగా, యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

- పెద్దపల్లి, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)

..మధ్యపేజీలో



జగిత్యాల: నర్సింగాపూర్ శివారులో గుట్టబోరుకు ప్రజలు వేసుకొన్న షెడ్లు

# ప్రభుత్వ భూముల్లో షెడ్లు

నర్సింగాపూర్ శివారులో వేలాదిగా వెలసిన గుడారాలు

- ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామన్న సీపీఎం నాయకుల ప్రకటనతో నిత్యం వందలాది మంది రాక
- అంతా మహిళా సంఘాల సభ్యులే
- వారితోనే పెద్ద గ్రూప్ ఏర్పాటు
- దరఖాస్తు ఇచ్చినవారికి షెడ్డు వేసుకునే చాన్స్
- అధికారుల ఫిర్యాదు.. రంగంలోకి పోలీసులు
- బాధ్యులపై కేసు నమోదు
- పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడమే మా లక్ష్యం: సీపీఎం నాయకులు
- నేడు ఐదు వేల మందితో ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్తామని స్పష్టం

అది ప్రభుత్వ స్థలం. మొన్నటిదాకా గుట్టబోరు ప్రాంతం. చెట్లు, పుట్టలతో అధ్వానంగా కనిపించే ఏరియా. అయితే, ఆ జాగను ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇవ్వాలని అధికారులు కొద్దిరోజుల క్రితమే చదును చేసే పనులకు శ్రీకారం చుట్టగా, కొందరు కొత్త కథ మొదలు పెట్టారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నవారికి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని ప్రకటించడంతో పేదలు నమ్మారు. తండోపతండాలుగా కదిలివచ్చి, డేరాలు వేయడం మొదలు పెట్టారు. చూస్తుండగానే విషయం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పాకడంతో డేరాలు పదుల సంఖ్యను దాటి వందకు, రెండు నెలల వ్యవధిలోనే వేలకు చేరడమేకాదు.. అక్కడే నివాసం ఉంటున్న వింత పరిస్థితి కనిపిస్తున్నది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేయగా, మరోవైపు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సోమవారం 5 వేల మందితో జగిత్యాల కలెక్టరేట్‌కు ర్యాలీ తీసేందుకు సీపీఎం నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

- జగిత్యాల, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)

.. 2లో

# అప్పుల రాష్ట్రమంటూ అసత్యపు ప్రచారం



కరీంనగర్: మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

- తెలంగాణను బంగారు పళ్లెంలో పెట్టి ఇచ్చాం
- డబ్బులన్నీ ప్రాజెక్టుల నిర్మాణాలకే ఖర్చు చేశాం
- తెలంగాణ కన్నా బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే ఎక్కువ అప్పులు
- ఆరు గ్యారెంటీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్
- సీఎం రేవంత్, ఎంపీ బండి సంజయ్‌పై ఆగ్రహం

.. 7లో

# ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, చిత్రంలో విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్‌సింగ్



- ఇప్పటికే రెండు అమలు చేస్తున్నాం • పదిహేను రోజుల్లో మరో రెండు.. • రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- మంత్రికి ఘన స్వాగతం పలికిన విప్, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు

.. 8లో

.. 7లో

# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

- లేకపోతే బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలి
- ఎంపీకి మేయర్ సునీల్‌రావు సవాల్



కరీంనగర్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

# కేసీఆర్ హయాంలోనే రిటైర్డ్ ఉద్యోగులకు పెద్దపీట

- దేశంలోనే తెలంగాణలో అత్యధికంగా పెన్షన్లు
- వైద్య పరంగా ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉంటా
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

.. 7లో

జగిత్యాల: రిటైర్డ్ ఉద్యోగిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

